క్లుప్తంగా

నియామకం



నియామక పత్రం అందిస్తున్న మంత్రి ఈశ్వర్

ధర్మారం: బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నియోజకవర్గ కో ఆర్డినేటర్‌గా ధర్మారం గ్రామానికి చెందిన మాధవరావును నియమిస్తూ రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో మంత్రి ఈశ్వర్ గెలుపునకు కృషి చేస్తానన్నారు.

నిమజ్జనానికి ఏర్పాట్లు చేయాలి



అధికారులకు సూచనలిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని ఎల్లమ్మ, గుండమ్మ చెరువులో బుధవారం జరగనున్న గణేశ్ నిమజ్జనోత్సవానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ మమతారెడ్డి అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. సోమవారం పనులను కమిషనర్ వెంకటేశ్‌తో కలిసి పర్యవేక్షించి పలు సూచనలిచ్చారు. గణపతి విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు క్రేన్లను అందుబాటులో ఉంచాలన్నారు. పలువురు కౌన్సిలర్లు తదితరులున్నారు.

పట్టణాభివృద్ధే లక్ష్యం

పెద్దపల్లి పట్టణాన్ని అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ మమతారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని పలువార్డుల్లో సీసీరోడ్లు, డ్రైనేజీల పనులు ప్రారంభించారు. కమిషనర్ వెంకటేశ్, మేనేజర్ శివప్రసాద్, కౌన్సిలర్లు కొంతం శ్రీనివాస రెడ్డి, రమాదేవి, గీతాంజలి, కనకలక్ష్మి, సుజాత, పద్మ, నూర్జహాన్ తదితరులున్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

మంథని: మండలంలోని భట్టుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరారు. క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.

సన్మానం

గోదావరిఖని: మేనిఫెస్టో కమిటీ చైర్మన్‌గా ఎంపికైన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబును సోమవారం కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. మంథనిలో ఆయను కలిసి శాలువాతో సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు రాజేశ్, ఎన్ఎస్‌యూఐ నాయకులు విజయ్‌కుమార్, నంది వెంకటేశ్ పాల్గొన్నారు.

అగ్నివీర్‌కు ఎంపిక

ధర్మారం: మండలంలోకి దొంగతుర్తికి చెందిన ఈర్ల అవినాష్ అగ్నివీర్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా అవినాష్‌ను ఎంపీటీసీ సభ్యుడు దాడి సదయ్య, ఇన్‌చార్జి సర్పంచ్ ముత్యాల చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చొప్పరి చంద్రయ్య అభినందించారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు

పాలకుర్తి: మండల తహసీల్దార్ జ్యోతిపై సమాచార హక్కు రక్షణ చట్టం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ముస్త్యాల రత్నాకర్ సోమవారం జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. బసంత్‌నగర్‌లో నివాసముండే తమ నాన్న ముస్త్యాల పోశెట్టి 2005లో చనిపోయారని, అప్పుడు గ్రామపంచాయతీ రికార్డులో నమోదు చేయించుకోలేదన్నారు. మరణ ధృవీకరణ పత్రం కోసం తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగా సర్టిఫికెట్ జారీ విషయంలో తహసీల్దార్‌తో పాటు కార్యాలయ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కార్యాలయానికి వచ్చే అర్జీదారుల పట్ల సిబ్బంది, అధికారులు దురుసుగా వ్యవహరిస్తున్నారన్నారు.

రక్తదానం చేయాలి

రామగిరి: రక్తదానంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఎస్సై మహేందర్ అన్నారు. సోమవారం జేఎన్టీయూ కళాశాలలో ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన రక్తదానంపై అవగాహన కల్పించారు. అత్యవసర సయమంలో రక్తం అందక వేలాదిమంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో అక్టోబర్ 2న పెద్దపల్లి జూనియర్ కళాశాల మైదానంలో రక్తదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారని, విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఆర్. దుర్గారావు, ఫిజికల్ డైరెక్టర్ పింగిలి కృష్ణారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజావాణికి వినతుల వెల్లువ

- సమస్యలు విన్నవించాలని అధికారులకు బాధితుల మొర
- వినతులు స్వీకరించిన అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్



అర్జీ స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్

మంథని: ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి మంచిస్పందన లభించింది. మంథని ప్రజావాణిలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ వినతులు స్వీకరిస్తారని తెలపడంతో డివిజన్ నుంచి పెద్దసంఖ్యలో వచ్చారు. అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్ రావడంతో కొందరు బాధితులు నిరాశకు గురయ్యారు. కలెక్టర్ వస్తారని చాలాసేపు ఎదురుచూసి కొందరు అర్జీలు ఇవ్వకుండానే వెనుదిరిగారు.

104 దరఖాస్తులు

మంథని ప్రజావాణిలో 104 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. భూ సమస్యలపై 67 అర్జీలు రాగా మిగిలిన శాఖల నుంచి 37 వచ్చాయి. తహసీల్దార్ చాంబర్, ముందు గదిలో పలుశాఖల అధికారులు కూర్చోగా ఇరుకుగా మారింది. దీంతో వినతులు ఇచ్చేందుకు వచ్చిన బాధితులకు అసౌకర్యం ఏర్పడింది.

దివ్యాంగులకు కానరాని ఏర్పాట్లు

వినతులు అందజేసేందుకు దివ్యాంగులు రాగా కార్యాలయంలోకి వెళ్లేందుకు ఇబ్బంది పడ్డారు. మెట్లు ఎక్కేందుకు సౌకర్యంగా లేకపోవడంతో చాలాసేపు బయటే ఉండగా వారిని పట్టించుకునే వారు కరవయ్యారు. స్థానికుల సాయంతో ఎలువురు లోపలికి వచ్చి వినతులు అందజేశారు.

ప్రజావాణికి వచ్చిన అర్జీలివే..

✦ రామగిరి మండలం సింగిరెడ్డిపల్లికి సంబంధించి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ సమస్యను స్థానికులు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

✦ మండలంలోని మైదుపల్లి శివారు సర్వే నం.152లోని ప్రభుత్వ మిగులు భూమిని కబ్జా నుంచి రక్షించి ఇళ్ల స్థలాలు కేటాయించాలని గ్రామస్తులు వినతులు అందించారు.

✦ ఇసుక రీచ్‌లతో దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని మంథని కాంగ్రెస్ నాయకులు అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు.

ఐదేళ్లుగా తిరుగుతున్నం



మంథని మున్సిపాలిటీ పరిధిలోని గంగాపురిలో 19-5/ఏలో గల భూమిని 2005లో కొనుగోలు చేశాం. తప్పుగా నమోదైన ఇంటిపేరును సవరించాలని ఐదేళ్లుగా అధికారులు చుట్టూ తిరుతున్నా సమస్య పరిష్కారం కావడం లేదు.

– రెడ్డి ఈశ్వరమ్మ, గంగాపురి, గోదావరిఖని

మూడుసార్లు దరఖాస్తు చేశా



ఆరేళ్ల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ వచ్చింది. వైద్యం కోసం నెలకు ఐదునుంచి ఆరువేల వరకు ఖర్చవుతోంది. పింఛన్ మంజూరు చేయాలని ఇప్పటికీ మూడుసార్లు దరఖాస్తు చేశాం. కానీ అధికారులెవరూ పట్టించుకోవడం లేదు.

– మిర్యాల రాజు, బోయిన్‌పేట, మంథని

గణనాథునికి ఘనంగా పూజలు



సుల్తానాబాద్: కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు

గణేశ్ నవరాత్రోత్సవాల్లో భాగంగా సోమవారం గణనాథుడు విశేష పూజలందుకున్నాడు. మహిళలు కుంకుమపూజలు నిర్వహించారు. పలు మండపాల వద్ద నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండపాల్లో నైవేద్యం సమర్పించారు. పలువురు నాయకులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుల్తానాబాద్‌లోని అల్ఫోర్స్ పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో భాగంగా విఘ్నేశ్వరునికి 101 నైవేద్య ప్రసాదాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



యైటింక్లయిన్‌కాలనీ: అన్నదానంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



రామగిరి : పూజల్లో పాల్గొన్న మహిళలు

బీజేపీ నాయకుల ధర్నా



ముత్తారం: కాసార్లగడ్డ మంథని–ముత్తారం ప్రధాన రోడ్డుపై బీజేపీ నాయకులు ధర్నా చేశారు. ముత్తారంలో ఇసుక క్వారీలతో రోడ్డు ధ్వంసమై ప్రయాణం ప్రమాదకరంగా మారిందని, ప్రభుత్వ ప్రవేశపెట్టిన గృహలక్ష్మి, దళిత, బీసీ బంధు పథకాలు బీఆర్ఎస్ వారికే ఇస్తూ అర్హులను విస్మరించారని ఆందోళన వ్యక్తం చేశారు. మంథని సీఐ గడిగొప్పుల సతీశ్, ముత్తారం ఎస్సై మధుసూదన్‌రావు చేరుకొని బీజేపీ నాయకులను చెదరగొట్టారు. అనంతరం వారిని ముత్తారం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఇక్కడ బీజేపీ మండల అధ్యక్షుడు కుమార్, నాయకులు శ్రీనివాస్, మహేశ్, కొంరయ్య, రాజమల్లు, తదితరులున్నారు.

సంక్షిప్త వార్తలు

నియామకం

సుల్తానాబాద్: మండలంలోని గట్టేపల్లి గ్రామ రైతు సమన్వయ కమిటీ చైర్మన్‌గా గుర్రం శ్రీనివాస్ గౌడ్‌ను నియమిస్తూ ఉత్తర్వుకాపీని రైతు సమన్వయ కమిటీ జిల్లా చైర్మన్ కాసర్ల అనంతరెడ్డి అందజేశారు. మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, రైతు సమన్వయ కమిటీ జిల్లా చైర్మన్ అనంత రెడ్డి ఎంపీపీ బాలాజీ రావు, మండల కన్వీనర్ రాజమల్లయ్య, శ్రీనివాస్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రాణాయామంతో ఆయుష్షు పెంపు

జ్యోతినగర్: ప్రాణాయామంతో ఆయుష్షు పెరుగుతుందని ఆధ్యాత్మిక యోగి శ్రీ సంత్ సదానంద గిరి మహరాజ్ సూచించారు. సోమవారం ఎన్టీపీసీ రామగుండం టీవీ గార్డెన్స్‌లో జరిగిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. కళాజ్యోతి శ్రీ రాఖాడి, సోమారపు అరుణ్‌కుమార్, లావణ్య, రామస్వరూప, మిట్టపల్లి సతీశ్‌కుమార్, పలువురు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధచూపాలి

ఎలిగేడు: ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని మెడికల్ ఆఫీసర్ నిస్సీ క్రిస్టీనా అన్నారు. సోమవారం మండలంలోని ధూళికట్ట, ర్యాకల్‌దేవ్‌పల్లి, సుల్తాన్‌పూర్ గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారు. అవయవదానంపై ప్రతిజ్ఞ చేయించి, ఇంటింటా తిరుగుతూ శానిటేషన్‌పై అవగాహన కల్పించారు. సీహెచ్‌వో విజేందర్‌రాజు, ఆరోగ్య విద్యా బోధకురాలు రాజేశ్వరిదేవి, ధూళికట్ట వైద్యాధికారి శ్రావణి, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

'స్వచ్ఛభారత్'

ఓదెల: ఓదెల రైల్వేస్టేషన్‌లో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని కార్యదర్శి సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. రైల్వేస్టేషన్‌లోని పరిసరాలను శుభ్రంచేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

యువతను తప్పుదోవ పట్టిస్తోన్న కాంగ్రెస్, బీఆర్ఎస్

గోదావరిఖని: కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రామగుండంలో శత్రువుగా, హైదరాబాద్‌లో మిత్రులుగా దోస్తానా చేస్తూ ఇక్కడి యువతను తప్పుదోవ పట్టిస్తున్నారని బీఎస్పీ నాయకులు అంబటి నరేశ్ విమర్శించారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అధికార, ప్రతిపక్ష నాయకులు యువతలో విషం నింపుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రత్యామ్నాయ పార్టీ బీఎస్పీ ఒక్కటేనన్నారు. సమావేశంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ కేతావత్ కృష్ణనాయక్, నాయకులు రవికుమార్, శ్రీధర్, మున్నాభాయ్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాపోటీలు ప్రారంభం

ధర్మారం: మండలంలోని నందిమేడారం సాంఘిక సంక్షేమ బాలుర విద్యాలయంలో సోమవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడాపోటీలను ఎంపీపీ కరుణ శ్రీ, జెడ్పీటీసీ పుస్కూరి పద్మజ, మార్కెట్ కమిటీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ జానకీ, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మిట్ట తిరుపతి, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ సలామోద్దీన్, ప్రిన్సిపాల్ మాధవిలత, పీఈటీలు సౌజన్య, కొమురయ్య పాల్గొన్నారు.

నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి

సుల్తానాబాద్‌రూరల్: వినాయక గణేశ్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై విజేందర్ అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని ఎస్‌వీఆర్ ఫంక్షన్‌హాల్‌లో సర్కిల్ పరిధిలోని ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఎస్సైలు శ్రీధర్, జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ పాల్గొన్నారు.

నిమజ్జనానికి ఏర్పాట్లు

సుల్తానాబాద్ : మండలకేంద్రంలోని చెరువు వద్ద గణేశ్ నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, చైర్‌పర్సన్ ముత్యం సునీత తెలిపారు. పట్టణంలోని పలు కాలనీల్లోనుంచి రోడ్డును చదును చేశారు.

నిధులు మంజూరు

జూలపల్లి: గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ అన్నారు. మండలకేంద్రంలో ప్రధాన రోడ్డు గుంతలమయంగా మారిందని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే మరమ్మతులకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. సోమవారం సర్పంచ్ నర్సింహ యాదవ్, ట్రినిటీ విద్యా సంస్థల చైర్మన్ ప్రశాంత్‌రెడ్డితో కలిసి జూలపల్లిలో మాట్లాడారు. రోడ్డు మర్మతులకు రూ.13 లక్షలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఉపసర్పంచ్ మహేశ్, మండల పరిషత్ వైస్ చైర్మన్ రమేశ్, వార్డు సభ్యులు ఆంకూస్, మేర శ్రీనివాస్, సతీశ్, రాజయ్య, సంతోశ్‌రెడ్డి, వెంకటరమణ, తదితరులున్నారు.

కరాటే పోటీల్లో ప్రతిభ



పాలకుర్తి: బసంత్‌నగర్‌లోని ఇండియా మిషన్ సెకండరీ పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి షాడో కాన్ కరాటే చాంపియన్ పోటీల్లో ప్రతిభ కనబర్చి పతకాలు సాధించారు. ఆదివారం సిద్దిపేటలోని కొండ భూదేవీ గార్డెన్స్‌లో జరిగిన పోటీల్లో జోస్మిత, బంగారు పతకం, సావియోన, ఫాతిమా, విశాల్, రుద్రాక్ష, అక్షయ్‌కుమార్ వెండిపతకాలు, సంజన, గౌతమ్‌సాయిలు కాంస్య పతకాలు సాధించారు. ఓవరాల్ చాంఫియన్‌షిప్‌ను ఇండియా మిషన్ పాఠశాల విద్యార్థులు సాధించారు. సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరాటే మాస్టర్ లక్ష్మణ్‌తో పాటు పతకాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ మహేంద్రన్, ప్రేంకుమార్, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.

ఏకగ్రీవ ఎన్నిక



నియామక పత్రం అందజేస్తున్న ఎన్నికల అధికారి

కమాన్‌పూర్: కమాన్‌పూర్ మత్స్యకార సొసైటీ సంఘం అధ్యక్షుడిగా గడుప కృష్ణమూర్తి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి సువర్ణ తెలిపారు. మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. సొసైటీలో 13 మంది డైరెక్టర్ స్థానాలకు 13 మంది నామినేషన్లు వేశారు. చివరి రోజు నలుగురు నామినేషన్లు ఉపసంహరించుకోగా 9 మంది బరిలో ఉండడంతో డైరెక్టర్ స్థానాల ఎన్నిక ఏకగ్రీవమైంది. అధ్యక్షుడిగా కృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడిగా గోగుల శ్రీనివాస్, కార్యదర్శిగా పిడుగు బీమయ్యతో పాటు డైరెక్టర్లుగా పిల్లి మల్లయ్య, పిట్టల తిరుపతి, పిగుడు పెద్దస్వామి, కందుల నర్సింగం, చుంచు మల్లేశ్, రాణవేన లక్ష్మీనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. కృష్ణమూర్తి మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధికి, సంక్షేమ పథకాలు మత్స్యకారులకు అందేలా కృషి చేస్తానన్నారు. ఎన్నికైన సంఘం సభ్యులను సంఘం నాయకులు పిల్లి శేఖర్, గోగుల నర్సయ్య, పిల్లి రాజు. మబ్బు శంకర్, రాసకొండ రవి అభినందించారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

మంథని: ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జ్యోతి అన్నారు. సోమవారం మంథని ప్రధాన చౌరస్తాలో అంగన్‌వాడీ మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొమురయ్య, నాయకులు వెంకటేశ్, గణేశ్, సందీప్, తదితరులన్నారు.

మహనీయుల స్ఫూర్తితో ప్రజా ఆశీర్వాద యాత్ర

- జెడ్పీ చైర్మన్ మధు



పుట్టమధుతో ఎమ్మెల్యే కోరుకంటి చందర్, ఎంపీ వెంకటేశ్ నేత

మంథని: మహనీయుల స్ఫూర్తితో నియోజకవర్గంలో ప్రజాఆశీర్వాదయాత్రకు శ్రీకారం చుట్టినట్లు బీఆర్ఎస్ మంథని అభ్యర్థి, జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధు తెలిపారు. ముత్తారంలో చేపట్టిన ప్రజాఆశీర్వాదయాత్రకు మంథని నుంచి బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులతో భారీ కాన్వాయ్‌తో పుట్ట మధు బయలు దేరి వెళ్లారు. తొలుత తన నివాసంలో తల్లి లింగమ్మకు నివాళి అర్పించారు. భార్య శైలజ వీరతిలకం దిద్దారు. రావులచెరువుకట్ట విశ్వబ్రాహ్మణ వీధి హనుమాన్ ఆలయంలో గణనాథుని దర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు. మహనీయులు విగ్రహాలకు ఎంపీ బొర్లకుంట వెంకటేశ్‌నేత, రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షినితో కలిసి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. 15రోజుల్లో 311 కిలో మీటర్లు ఆశీర్వాద యాత్ర కొనసాగిస్తారు.

అవినీతికి కేరాఫ్‌గా మారిన బీఆర్ఎస్



మాట్లాడుతున్న మక్కాన్‌సింగ్

జ్యోతినగర్: బీఆర్ఎస్ పార్టీ అవినీతికి కేరాఫ్‌గా మారిందని డీసీసీ అధ్యక్షుడు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ విమర్శించారు. ఆదివారం రాత్రి రామగుండం కార్పొరేషన్ మూడో డివిజన్ జంగాలపల్లె గ్రామంలో జరిగిన కాంగ్రెస్ పార్టీలోకి చేరికలో ఆయన పాల్గొన్నారు. పార్టీలో చేరుతున్న వారికి కండువాలు కప్పి స్వాగతించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రామగుండం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడానికి ప్రతీఒక్కరు కృషి చేయాలని కోరారు. పార్టీలో రాంపల్లి రాజయ్య, మేరుగు గట్టయ్య, నగేశ్, జక్కుల కొమురయ్య, పర్వతాలు, సత్తయ్య, రాజ్‌కుమార్, భూమయ్య, శ్రీను, బాణయ్య, కనకయ్య, మల్లేశ్, తిరుపతి, గట్టయ్య, ఓదెలు, చింతల మహేశ్, రాజయ్య, భీమయ్య ఉన్నారు. ఎన్టీపీసీ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఆసిఫ్ పాషా, డివిజన్ అధ్యక్షుడు ఈదునూరి మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

'టీఎస్‌పీఎస్సీని రద్దుచేయాలి'



మాట్లాడుతున్న రాజేందర్

పెద్దపల్లిరూరల్: టీఎస్‌పీఎస్‌సీ కమిషన్ బోర్డును రద్దుచేసి కొత్త కమిటీని నియమించాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ శ్రేణులతో కలిసి కలెక్టరేట్‌కు వద్దకు చేరుకొని ధర్నా నిర్వహించారు. గ్రూప్1 పరీక్షల్లో 270 ఓఎంఆర్ షీట్లు అదనంగా ఎలా వచ్చాయో సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని, అభ్యర్థులకు రూ.లక్ష చొప్పున పరిహారం ఇవ్వాలన్నారు. నాయకులు రాజు, సవిత, స్వప్న, వెంకటేశ్, రవికుమార్, రాకేశ్, రాహుల్, శారద తదితరులున్నారు.

గోదావరిఖనిటౌన్: ప్రభుత్వ నిర్లక్ష్యం, అసమర్థత కారణంగానే గ్రూప్–1 ప్రిలిమ్స్ రద్దయిందని, ప్రభుత్వం అభ్యర్థులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేణికుంట్ల ప్రీతం డిమాండ్ చేశాడు. టీఎస్‌పీఎస్‌సీ చైర్మన్‌తోపాటు సభ్యులందరినీ తొలగించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు.

మంథని: ప్రభుత్వం గ్రూపు–1 పరీక్ష అభ్యర్థులకు రూ.5లక్షల నష్ట పరిహారం చెల్లించాలని బీజేపీ మండలాధ్యక్షుడు వీరబోయిన రాజేందర్ డిమాండ్ చేశారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. కోచింగ్ కేంద్రాల్లో వేలాది రూపాయలు వెచ్చించి పరీక్ష రాసిన అభ్యర్థులు ప్రభుత్వ నిర్లక్ష్యంతో నష్టపోయారన్నారు. పట్టణ శాఖ అధ్యక్షుడు బూడిద తిరుపతి, మండల ఇన్‌చార్జి మధూకర్, నాయకులు బూడిద రాజు, శరీపుద్దీన్, గురువేశ్, కోరబోయిన మల్లికార్జున్, శేఖర్, తదితరులున్నారు.

సీఎం, మంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

ధర్మారం: ప్రభుత్వం దసరా కానుకగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారం అమలు చేస్తున్నట్లు ప్రకటించడంపై హర్షం వ్యక్తంచేస్తూ మండల కేంద్రంలో ఎస్ఆర్ఎస్‌వీ మండలశాఖ అధ్యక్షుడు దేవి వంశీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రి కొప్పుల ఈశ్వర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎండీ అజాం, శశిధర్, సంపత్, చందు, సాయి, అంజిత్, రాజు, సన్నీ పాల్గొన్నారు.

ప్రమాదబీమా చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న అధికారులు

రామగిరి: సింగరేణి కార్మికులు తక్షణమే తమ బ్యాంక్ ఖాతాలను కార్పొరేట్ జీతాల ఖాతాగా మార్చుకోవాలని ఏపీఏ జీఎం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం ఆర్జీ–3 జీఎం కార్యాలయంలో ఏపీఏ గనిలో బూర్ల సారయ్య ప్రమాదవశాత్తు మృతిచెందగా మృతుడి భార్య జ్యోతికి ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ అనుపమ్ ఆదర్శ్, ఏపీఏ జీఎం చేతుల మీదుగా రూ.40 లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేశారు. ఎస్‌వోటూ జీఎం డీ భైద్య, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డీవైపీఎంలు మారుతి, శ్రీహరి, హరీశ్, సీనియర్ పీవో రవిచంద్ర, సెంటనరీ కాలనీ ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు వైద్యపరీక్షలు

యైటింక్లయిన్‌కాలనీ: రామగిరి మండలం జల్లారం పంచాయతీ పరిధి సింగరెడ్డి పల్లిలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లాశాఖ ఆధ్వర్యంలో మొబైల్ మెడికల్ యూనిట్ ద్వారా వృద్ధులకు ఉచిత సంచార వాహన వైద్యసేవలు అందించారు. వృద్ధులు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశా రు. సర్పంచ్ హరీశ్, ఐఆర్‌సీఎస్ చైర్మన్ రాజగో పాల్, వైస్ చైర్మన్ రవీందర్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఆశీర్వాద యాత్రకు తరలివెళ్లిన నాయకులు

కమాన్‌పూర్: ముత్తారం మండలకేంద్రం నుంచి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు చేపడుతున్న ప్రజా ఆశీర్వాద యాత్రకు మండలంనుంచి బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు వాహనాల్లో పెద్ద ఎత్తున తరలివెళ్లారు

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

రామగిరి: విద్యార్థులు స్వచ్ఛతపై అవగాహన పెంచుకొని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఎంపీడీవో కార్యాలయం, కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా నిర్వహించారు. విద్యార్థులు కళాశాల ప్రాంగణంలోని లైబ్రరీ, ల్యాబ్‌ల వద్ద పిచ్చి మొక్కలను తొలగించారు. ప్రోగ్రాం అధికారి ఆర్. దుర్గారావ్, సివిల్ విభాగాధిపతి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రంలో రద్దీ

జ్యోతినగర్: ఆధార్ అప్‌డేట్ కోసం ప్రజలుబారులు తీరుతున్నారు. సోమవారం ఎన్టీపీసీ రామగుండం ఎఫ్‌సీఐ క్రాస్ రోడ్డులోని ప్రభుత్వ ఆధార్ కేంద్రంలో ప్రజలు గంటల తరబడి వేచి ఉండటంతో అసహనానికి గురయ్యారు. రేషన్ కార్డు కేవైసీ, ఓటరు కార్డు అప్‌డేట్, ఆధార్ మార్పులు, చేర్పులు, మొబైల్ నంబర్‌కు లింక్ సంబంధిత పనుల కోసం వచ్చేవారికి సిబ్బంది లేరని, సేవలందించాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు.

సేవాభావం అలవర్చుకోవాలి

గోదావరిఖనిటౌన్: ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎన్ఎస్ఎస్ పీవో దామెరకొండ శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రిన్సిపాల్ అంజయ్య మాట్లాడారు. విద్యార్థులు సేవాభావం అలవర్చుకోవాలన్నారు. అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.